ప్రజాశక్తి

శనివారం 14 అక్టోబర్ 2023 5

శ్రీ సత్యసాయి



ఆర్టీసీ బస్సు బోల్తా.. పలువురికి గాయాలు

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

మండల పరిధిలోని గౌనిపల్లి సమీపంలో ఎపిఎస్ ఆర్టీసీ బస్సు బోల్తా పడడంతో కండక్టర్‌తో పాటు ప్రయాణికులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. హిందూపురం డిపోనకు చెందిన బస్సు కదిరి నుంచి హిందూపురం వెళ్తుండగా గౌనిపల్లి సమీపంలో అదుపు తప్పి గుంతలోకి బోల్తా పడింది. ఆ ప్రాంతంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు జరుగుతుండగా రోడ్డు పక్కన మట్టి ఎక్కువగా తీయడం, అక్కడ సూచిక బోర్డు లేకుండున ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో అదుపుతప్పి గుంతలో పడిపోయింది. కండక్టర్ రాజేశ్వరి, ప్రయాణికులు రమణమ్మ, అంజనమ్మకు తీవ్ర గాయాలయ్యాయి మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్షతగాత్రులను 108లో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రతి కుటుంబానికీ రెండు ఎకరాల సాగు భూమి పంపిణీ చేయాలి

భూపోరాటంలో పేదలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

రాష్ట్ర భూసదస్సులో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్



పట్టణంలో నాయకుల మహాప్రదర్శన



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్

ప్రజాశక్తి -పెనుకొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ విమర్శించారు. శుక్రవారం శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర భూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ అధ్యక్షతన పేదలకు భూమి కోసం నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, వి. రాంభూపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం నాయకులు శివనాగమణి, దిల్షాద్, ఇఎస్ వెంకటేశ్వర్లు, సుబ్బి రెడ్డి, పెద్దన్న, ప్రవీణ్, శ్రీనివాసులు, ఓనాపురం వెంకటరామిరెడ్డి, కదిరప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదలకు సాగు భూములు పంచడంలో పూర్తి విఫలమయ్యాయన్నారు. గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వాలు సైతం పేదలకు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వడం లేదన్నారు. సాగుదారులకు సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. దున్నే వాడిదే భూమి అని తెలిపారు. భూములు ఇస్తారా లేక దున్నుకోమంటారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు లేక పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇస్తారా లేక ఆక్రమించుకోమంటారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదల భూములను సెజ్ల పేరుతో తీసుకుంటూ పేదలకు భూములు లేకుండా చేస్తున్నారన్నారు. కియా పరిశ్రమకు భూములు తీసుకున్న వారి రైతు కుటుంబాలకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ప్రశ్నించారు. పేదల భూముల కాదు ధనవంతుల భూములు తీసుకోవాలన్నారు. ఒక వేల పేద భూములు తీసుకోవాల్సి వస్తే ఆ కుటుంబాలకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి, పరిశ్రమల ఏర్పాటుకు సిపిఎం వ్యతిరేకం కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీ అండ చూసుకొని అసైన్మెంట్ చట్టాన్ని సవరించారన్నారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య అని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పేదలకు అండగా ఎర్రజెండా ఉంటుందని తెలిపారు. పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతోందని, పెత్తందారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని అన్నారు. ఆఖరికి స్వాతంత్య్రానికి స్థలాలు లేకుండా చేశారని విమర్శించారు. ప్రతి ఒక్కరికి రెండు ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి సంబంధించి కేంద్రం రూ. 5లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు మొత్తం రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళలో ఎర్రజెండా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి రూ 7,40,000 ఇస్తోందన్నారు. అదేవిధంగా కేరళలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 13 రకాల వస్తువులను పంపిణీ చేస్తున్నారని మన రాష్ట్రంలో కూడా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అన్ని వస్తువులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. భూములకై పోరాడుతున్న పేదలపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పుట్టపర్తి జిల్లాలో అధికంగా భూ పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. పేదలకు భూ పంపిణీ జరిగేంత వరకు ఇళ్ల స్థలాలు దక్కేంతవరకు సిపిఎం వారికి అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కర్నాటక రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ముణి వెంకటప్ప, చిక్కబలాపురం జిల్లా నాయకులు రాఘునాథ్ రెడ్డి , చెన్నరాయప్ప, స్థానిక సీనియర్ నాయకులు హరి, సాంబ శివ, రమేష్, గంగాధర్, బాబావలి, వెంకటరాముడు, తిప్పన్న, నారాయణ, కొండా వెంకటేష్, హనుమయ్య, వెంకటేష్, రంగప్పతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు,సాగుదారులు, పేదలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన ప్రజలు, మహిళలు

భూపంపిణీని చేర్చి దశరత్నాలుగా ప్రకటించాలి



నవరత్నాలలో భూ పంపిణీ పథకాన్ని చేర్చి దశరత్నాలుగా మార్చి ప్రభుత్వ బంజర్లు మిగులు భూములు పేదలకు పంచాలి. అన్యాక్రాంతమైన భూములను తిరిగి పేదలకు ఇవ్వాలి. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు చేయాలి. బలవంతపు భూసేకరణ ఆపాలి. పేదల చేతుల్లో ఉన్న స్థలాలకు, గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి.

దడాల సుబ్బారావు,
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

భూపోరాటంలో పాల్గొన్న పేదలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



భూములకై పోరాడుతున్న పేదలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి. ప్రభుత్వ భూములను పేదల భూములను కార్పొరేట్లకు ప్రభుత్వాలు కట్టి పెడుతున్నాయి. ఏళ్ల తరబడి భూములు సాగు చేసుకుంటున్న సాగుదారులకు పట్టాలు పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి.

ప్రభాకర్‌రెడ్డి,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

అర్హులందరికీ రెండెకరాల భూమి ఇవ్వాలి



అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలి. భూములు సేకరిస్తున్న చోట 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి. ప్రభుత్వాలు పేదలకు భూములు పంపిణీ చేయడం లేదు. కేరళ బెంగాల్ త్రిపుర రాష్ట్రాలలో 20 లక్షల ఎకరాలకు పైగా పేదలకు భూములు పంచారు. పేదల గుడిసెలు వేసుకున్న చోటే ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో భూ పోరాటాలు పెద్దఎత్తున చేస్తాం,

రాంభూపాల్,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

పేదల భూములు లాక్కొంటున్న ప్రభుత్వం



రాష్ట్ర అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, ప్రాజెక్టులు, జగనన్న కాలనీల నిర్మాణం పేరుతో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కొంటోంది. సత్య సాయి జిల్లాలో పరిగి, మడకశిర, సోమందేపల్లి, చిలమత్తూరు, లేపాక్షి, ఎన్‌పి కుంట, కనగానపల్లి, గోరంట్ల, రొద్దం తదితర మండలాల్లో పేదల భూములు పరిశ్రమలకు తీసుకొని నామమాత్రంగా నష్టపరిహారం ఇచ్చారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు రక్షణగా ఉన్న 9/77 చట్టాన్ని జగన్ ప్రభుత్వం శాసనసభలో సవరించింది. ఈ చట్టాన్ని సవరించడంతో భవిష్యత్తులో పేదల చేతుల్లో భూములు లేకుండా పోయే ప్రమాదం ఉంది.రొద్దం మండలంలోని కోగిర, కంబాలపల్లి, శాపురం గ్రామాలలో ప్రభుత్వ భూములను ఏళ్ళకొద్దీ సాగు చేసుకుంటున్న సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి. చిలమత్తూరు మండలంలో పేదలు వేసుకున్న గుడిసెలను రెవిన్యూ అధికారులు పోలీసుల ద్వారా బలవంతంగా తొలగించి గుడిసెలకు నిప్పు పెట్టారు.

ఇంతియాజ్
సిపిఎం సత్యసాయి జిల్లా కార్యదర్శి



సిఎం బహిరంగ సభాస్థలిని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

సిఎం బహిరంగ సభకు స్థల పరిశీలన

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తికి రానున్న తరుణంలో అందుకు అవసరమైన సభా ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈనెల 19న జగనన్న చేదోడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎం హాజరవుతున్న నేపథ్యంలో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలోని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తులసి రఘురాం పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎయిర్‌పోర్టు సమీపంలో గల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టరు ఎస్పీతోసిఎం పర్యటన వివరాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, డీఆర్వో కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, తహశీల్దార్ నవీన్ కుమార్, వైసిపి నాయకులు మాధవరెడ్డి, రంగారెడ్డి, గంగాధర్, నరసారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీనరసమ్మ ఇతర జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

16 నుంచి ఇవిఎంల పరిశీలన

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 16 నుండి ఇవిఎంల మొదటి దశ పరిశీలన జరుగుతుందని ఈ కార్యక్రమం 20 రోజులపాటు నిర్వహిస్తామని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమం అమలుపై ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఒ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వెన్నికల డిప్యూటీ తాహశీల్దార్లకు, పంచాయతీ సెక్రటరీలకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఈనెల 16 నుండి 20 రోజులపాటు ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో పాల్గొనే వారందరికీ విధులు కేటాయించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిఆర్ఒకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 7 గంటల వరకు జరుగుతుందని ఇందుకోసం 24 టేబుళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా టేబుళ్లలో డిప్యూటీ తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ ఉండాలన్నారు. బెల్ కంపెనీ నుంచి 12 మంది ఇంజనీర్లు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులందరూ బాధ్యతగా పాల్గొని ఈవీఎం యంత్రాల పనితీరును పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం, పుట్టపర్తి, కదిరి ఆర్డీవోలు తిప్పేనాయక్, భాగ్య రేఖ, రాఘవేంద్ర, ధర్మవరం, మడకశిర, పుట్టపర్తి, సోమందేపల్లి, కదిరి, హిందూపురం తహశీలార్లు యోగేశ్వరి దేవి, మురారి, నవీన్ కుమార్, సురేష్ కుమార్, సునీత, స్వర్ణలత డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రయాణికుల భద్రతలో నిర్లక్ష్యం తగదు

ఆర్పీఎఫ్ సౌత్ సెంట్రల్ ఐజి ఆరోమాసింగ్ ఠాకూర్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



రైల్వేస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఆర్పీఎఫ్ సౌత్ సెంట్రల్ ఐజి ఆరోమాసింగ్ ఠాకూర్

రైల్వే ప్రయాణికులకు భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహించరాదని ఆర్పీఎఫ్ సౌత్ సెంట్రల్ ఐజి ఆరోమాసింగ్ ఠాకూర్ హెచ్చరించారు. ఆయన శుక్రవారం ధర్మవరం ఆర్పీఎఫ్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అలాగే ప్రయాణికులకు అందించాల్సిన సేవలను వివరించారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించి రైల్వేశాఖకు మంచి గుర్తింపు వచ్చేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రయాణికుల రక్షణ, సమస్యలు పరిష్కరించడంలో ఆర్పీఎఫ్ కీలక పాత్రవహించాలన్నారు. రైల్వే ఆస్తులను పరిరక్షించడంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైల్వేశాఖలో అనునిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. అనంతరం ఆర్పీఎఫ్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గుంతకల్లు ఆర్పీఎఫ్ డీఎస్పీ మురళీకృష్ణ, విశ్వనాథ్‌మిశ్రా, ఎస్ఐ రోహిత్, ధర్మవరం ఆర్పీఎస్ సిఐ బోయ కుమార్, ధర్మవరం జీఆర్పీ సిఐ నాగరాజు, ఎస్ఐ గోపికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గాండ్లపెంట

ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్దామని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి సూచించారు. 'ఎపికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంపై శుక్రవారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జెసిఎస్ ఇన్‌ఛార్జులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా మండల వ్యాప్తంగా ప్రతి చెరువుకూ నీళ్లు నింపే కార్యక్రమం త్వరలోనే చేప డతామన్నారు. 2024 నుంచి పింఛనుదారులకు రూ. 3వేలు ఇస్తామన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి 'ఎపికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.జగ న్మోహన్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎస్.ఫయాజ్‌అలీ, సింగిల్‌విండో అధ్యక్షుడు ఎస్.హైదర్‌వలి, సర్పంచులు ఎస్.రహంతుల్లా, రవీంద్రనాయక్, నాగభూషణంరెడ్డి, ఆర్‌బికె ఛైర్మన్ శంకరనాయు డు, భాస్కర్‌రెడ్డి, కె.హుస్సేన్‌పీరా, లక్ష్మీనరసింహగౌడ్, పామిడి మహమ్మద్ ఇక్బాల్, ఎస్‌వి.సికిందర్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

కదిరి టౌన్ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి సిఎం జగన్ పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కదిరి బ్రాహ్మణపల్లి నుంచి వీరచిన్నయ్యగారిపల్లి వరకూ రూ. 42 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. సిఎం జగన్ సహకారంతో రూ. 42 లక్షలు ఖర్చు చేసి ఈ మార్గంలో సీసీ రోడ్డు వేశామన్నారు. వైసిపి అధికారం లోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి అప్రోచ్ రోడ్లు వేశామన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో రూ. కోటి లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపిసిసిలో జిల్లా వాసులకు సముచిత స్థానం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నాయకులకు ఆ పార్టీ అధిష్టానం వివిధ పదవులు కట్టబెట్టింది. ఈ మేరకు శుక్రవారం వారు నియామక పత్రాలు అందుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రెండోసారి ఎన్నికయ్యారు. పుట్టపర్తి నుంచి కోటా సత్యం, పెనుకొండ నుంచి కెటి.శ్రీధర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితుల య్యారు. కదిరి నుంచి అహమ్మద్, షానవాజ్, హరిప్రసాద్‌లకు జనరల్ సెక్రటరీ పదవులు కట్టబెట్టారు. వారి నియామకం పట్ల జిల్లాలోని సీనియర్ నాయకులు గౌస్‌బాషా, రాము, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

హిందూపురం : రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో పట్టణానికి చెందిన ఇద్దరిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎంపికైన బాలాజీ మనోహర్, కాలవ హరిత మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి తమకు ఎపిసిసి కమిటీలో అవకాశం కల్పించడం సంతో షంగా ఉందన్నారు. పార్టీ అభివృద్ధికి మరిత కృషి చేస్తామన్నారు. తమ నియమాకానికి సహకరించిన సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, రాష్ట్ర అధ్యక్షులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

కదిరి అర్బన్ : ఎపిసిసి ప్రధాన కార్యదర్శిగా టిఎస్ అహ్మద్‌హుస్సేన్‌ను నియమించినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుంచి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.



వ్యవసాయ బోరుబావి నుంచి నీటిని తెచ్చుకుంటున్న దృశ్యం

తాగునీటి ఇక్కట్లు

ప్రజాశక్తి - మడకశిర

మడకశిర నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కొంకల్ పంచాయతీ సోమసేనగుండ్లు గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలలుగా సమస్య నెలకొన్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో గ్రామస్తులు తాగునీటి కోసం ప్రతిరోజు 2 కిలోమీటర్లు నడిచి వెళ్లి వ్యవసాయ బోరుబావుల్లో నీటిని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు గుడిబండ విద్యార్థులు

ప్రజాశక్తి-గుడిబండ

స్థానిక జడ్పి హైస్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిమ్మింగ్ పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం గోవిందప్ప, పిడి సాయికృష్ణ, పిఇటి అజరుద్దీన్ తెలి పారు. అండర్-14 బాలికల విభాగంలో పిఆర్.చరిత, అండర్-17 బాలికల విభాగంలో ఆర్.గురుచరణ్, అండర్-17 బాలుర విభాగంలో డి.చేతన్ ఎంపికైనట్లు తెలిపారు. వీరిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు సాయికృష్ణ, అజారుద్దీన్‌లను ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అభినందించారు.

కెజిబివి విద్యార్థినులకు కళ్ల కలక

ప్రజాశక్తి - సోమందేపల్లి

మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లి సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయలో పలువురు విద్యార్థినులకు కళ్ల కలక సోకింది. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకూ, జూనియర్ కళాశాలలో కలిపి మొత్తం 250 మంది ఉండగా దాదాపు 40 మంది కళ్ల కలకతో బాధపడుతున్నారు. కొందరికి కళ్లు ఎర్రగా మారి నొప్పితో ఇబ్బంది పడుతుండటంతో ప్రత్యేకాధికారి అనిత వారిని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అలాగే స్థానిక వైద్య సిబ్బంది పాఠశాలకు వెళ్లి చికిత్స చేశారు.

ఫార్మసీ పాలిటెక్నిక్ ఫలితాల్లో 'పురం' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

ఫార్మసీ పాలిటెక్నిక్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మరోసారి హిందూపురం కళాశాల విద్యార్థిని హాజిరా ఫాతిమా ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ హరీష్‌బాబు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన హాజిరా ఫాతిమా 992/1000, సాధియబాను (978), అర్షియాబాను(971) లకు ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు జ్ఞాపికలు అందించి అభినందించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ రెండేళ్లు వరుసుగా కళాశాల విద్యార్థులు ఫార్మాసీ విభాగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. మొదటి సంవత్సరం డి-ఫార్మా ఫలితాల్లో సైతం విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు.



వైసిపి నుంచి టిడిపిలో చేరిన నాయకులు

టిడిపిలో పలువురి చేరిక

గుడిబండ : పట్టణంలోని బాలాజీనగర్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు భూతరాజు, మారన్న, మంజునాథ్, కొలిమి నాగరాజు, నాగేంద్ర, నాగప్ప, రామప్ప తదితర 20 కుటుంబాలు తమ అనుచరులతో కలిసి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్య దర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి ఆధ్వర్యంలో టిడిపిలో చేరగా వారికి పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్యచౌదరి, నాగరాజు, భీమరాజు, కృష్ణమూర్తి, సన్నీరప్ప, రవికుమార్, కాంతరాజు, నరేష్, హనుమంతేగౌడ్, సన్నీరప్ప, రాము పాల్గొన్నారు.

ప్రజల్లో నమ్మకం కలిగించాలి : ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : పోలీసులు విధి నిర్వహణలో బాధ్యతగా పని చేసి పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకం పెంచాలని ఎస్పీ మాధవ్‌రెడ్డి ఆదేశించారు. పెనుకొండ టౌన్ ఎస్ఐగా పని చేసిన రమేష్ కియా స్టేషన్‌కు బదిలీ అయ్యారు. శుక్రవారం ఆయన ఎస్పీ ఛాంబర్‌లో ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. విధులు సమర్థవంతంగా నిర్వహించి, మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఎస్ఐకి సూచించారు.

సిఆర్‌పి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-మడకశిర

రొళ్ల మండల పరిధిలోని అలపనపల్లి కాంప్లెక్స్ పరిధిలో పని చేస్తూ ఇటీవల మృతి చెందిన శివన్న భార్య, తల్లిదండ్రులను శుక్రవారం యుటిఎఫ్ నాయకులు వారి స్వగ్రామమైన రంగనపల్లికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. శివన్న పిల్లల చదువులకు యుటిఎఫ్, తాలూకా వాల్మీకి ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న, నాయకులు వై.జోగప్ప, పి.ఓబన్న, టి.మూడ్లగిరియప్ప, డి.నరసింహప్ప, వివిఎన్.మాలింగప్ప, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-కదిరి అర్బన్

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 8,13,42,524 ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అందులో రూ. 80,829 దుర్వినియోగం అయిందని, ఆ సొమ్మును రికవరీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రామాంజనేయులు, విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, ఎంపిపి అమర్‌నాథ్ రెడ్డి, ఎంపిడిఒ అంజనప్ప, ఎపిడి శివశంకర్, సర్పంచులు, ఉపాధిహామీ వేతనదారులు, సామాజిక తనిఖీ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు సిమెంట్ బల్లలు వితరణ

ముదిగుబ్బ : మల్లేపల్లి జడ్పి హైస్కూల్‌లో చదువుకొని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు 6 సిమెంట్ బల్లలు అందజేశారు. చెన్నకేశవరెడ్డి, నరసింహయాదవ్, విశ్వనాథ్, శతకరశెట్టి కలిసి రూ. 30 వేల విలువ చేసే బల్లలను హెచ్‌ఎం బసీరుద్దీన్, ఉపాధ్యాయులు షాకీర్, వెంకటనారాయణరెడ్డి, రవి, వంశీ, రజనీకాంత్, సుప్రిమాన్, శంకర్, కిశోర్, నరసింహమూర్తి, రోజారమణి, లక్ష్మినరసమ్మ, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రేపు మూర్ఛ వైద్య శిబిరం

హిందూపురం : పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులో ఉన్న అల్ హి లాల్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మూర్ఛ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జెవివి అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, డాక్టర్ ఈటి రామ్మూర్తి శుక్రవారం తెలిపారు. మూర్ఛ వ్యాధిగ్రస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్.ఈశ్వర్ రెడ్డి పలువురికి ఆదర్శమని హెచ్‌ఎం అశ్విని పేర్కొన్నారు. శుక్రవారం మహాలయ అమావాస్య పురస్కరించుకొని ఆయన తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చిలమత్తూరు మండల పరిధిలోని ఎస్.ముదిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర వాటిని అందజేశారు. ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు.

వంతెనకు మరమ్మతులు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారిపల్లి వద్ద చిత్రావతి నదిపై నిర్మించిన వంతెన గతేడాది అధిక వర్షాలకు కొట్టుకుపోయింది. ఆ తర్వాత తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న వంతెన నెల రోజుల క్రితం వరదకు మళ్లీ కొట్టుకుపోయింది. ఈ తరుణంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో వైసిపి నేత మాదినేని చెన్నకృష్ణ సొంత నిధులతో వంతెన మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాయలవారిపల్లి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో తాత్కాలికంగా వంతెన నిర్మిస్తున్నట్లు తెలిపారు.



వంతెన మరమ్మతులు చేయిస్తున్న వైసిపి నేత చెన్నకృష్ణ

చంద్రబాబుకి ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి

ప్రజాశక్తి-రొద్దం

టిడిపి అధినేత చంద్రబాబుని ఆరోగ్యం పరంగా దెబ్బతీసి ప్రమాదానికి గురిచేయకుండా చేయడమే లక్ష్యంగా సిఎం జగన్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి ధ్వజమెత్తారు. మండల పరిధిలోని ఆర్.మరువపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబుని కక్ష సాధింపుగా జైల్లో పెట్టిందని, సరైన సౌకర్యాలు కల్పించ కపోవడం, మెరుగైన వైద్యసేవలు అందించకపోవడం దారుణమన్నారు. తక్షణమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. డి హైడ్రేషన్‌తో అస్వస్థతకు గురయ్యే వరకూ జైలు అధికారులు ఏం చేస్తున్నారని, ఆయన ఆరోగ్యం క్షీణిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఆయనతో పాటు జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, చిన్నప్పయ్య, మురళీ ఉన్నారు.

కేంద్రం జోక్యం చేసుకోవాలి : సవితమ్మ

చంద్రబాబుకు అత్యవసర వైద్యం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఈ విషయంలో తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ కోరారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జైలులో ఆయనకు ఏదైనా జరిగితే సిఎం జగనే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో డివి ఆంజనేయులు, ఆంజనేయులు, శ్రీరాములు, సూర్యనారాయణ, కురుబ వాండ్లపల్లి సోము, త్రివేంద్ర, శ్రీనివాసులు, వాసుదేవరెడ్డి, ప్రకాష్, సురేష్, బాబు, ఆది పాల్గొన్నారు.

మడకశిర : జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణంలోని బాలాజీ నగర్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయితీ సొమ్ము మొత్తం కేంద్రం ఇస్తుంటే సిఎం జగన్ ఇళ్లు కట్టించిన ఘనత తమదేనని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లకు సైతం వైసిపి రంగులు వేయించి వారి ఖాతాలో వేసుకున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కట్టించారా అని స్థానిక ఎమ్మెల్యేని ప్రశ్నించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

సైకో సిఎం జగన్ ఎపికి అవసరమా : కందికుంట

కదిరి అర్బన్ : జైలులో చంద్రబాబు అనారోగ్యంతో బాధపడుంటే మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్న సైకో సిఎం రాష్ట్రానికి అవసరమా అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ప్రశ్నించారు. జైలులో చంద్రబాబుకి సరైన వసతులు, వైద్య సదుపాయం కల్పించకపోవడాన్ని ఖండిస్తూ స్థానిక జ్యోతిరావుపూలే ప్రధాన కూడలి వద్ద కందికుంట ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కందికుంట మాట్లాడుతూ చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలని, లేనిచో టిడిపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాస్తారోకో కారణంగా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పట్టణ సిఐ నారాయణరెడ్డి, ఎస్ఐ బాబ్‌జాన్, సిబ్బంది అక్కడికి చేరుకొని వారికి సర్ది చెప్పారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారధి

చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీయాలని కుట్ర : పరిటాల శ్రీరామ్

ధర్మవరం టౌన్ : చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీయాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని, అందుకే ఆయనకు జైలులో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడుతున్నారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీరామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబును తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి ఆధునాతన వైద్యం అందించాలని కోరారు. సమావేశంలో నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, చింతలపల్లి మహేశ్‌చౌదరి, నాగూర్‌హుస్సేన్, మేకల రామాంజనేయులు, గొట్లూరు శీన, కేశనాళ్ళ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

గోరంట్ల రూరల్ : ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం రాత్రి పట్నంలో చోటు చేసుకుంది. బాధితుడి బంధువులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రాజేంద్ర(33) ద్విచక్ర వాహనంపై గోరంట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా హిందూపురం రోడ్డులోని ఎస్సీ హాస్టల్ సమీపంలో గుమ్మయ్యగారిపల్లి వైపు నుంచి వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా మారడంతో ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ వినోద్‌కుమార్ బెంగళూరు కు సిఫారసు చేశారు. ఢీకొట్టిన ట్రాక్టర్ ఆపకుండా వెళ్లిపోయినట్లు వారు తెలిపారు.

పోలీసుల అదుపులో అనుమానితులు

చిలమత్తూరు : మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలో నకిలీ బంగారం రవాణా చేస్తున్నారన్న అనుమానంతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి 3.5 కిలోల బంగారం(నిజమైందా? నకిలీదా తెలియదు) స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. వారు బెంగళూరు వైపు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న బస్సులో పట్టుబడినట్లు సమాచారం.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

ధర్మవరం టౌన్ : ముదిగుబ్బకు చెందిన దర్శన్‌రెడ్డి అనే బాలుడిని శుక్రవారం జిఆర్‌పి పోలీసులు క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. జిఆర్‌పి ఎస్ఐ గోపీకుమార్ మాట్లాడుతూ దర్శన్‌రెడ్డి గురువారం అతడి తండ్రి శ్రీనివాసరెడ్డి వద్ద పాఠశాలలో ఫీజు కట్టాలని చెప్పి రూ. వెయ్యి తీసుకొని పాఠశాలకు వెళ్లకుండా బస్సులో అనంతపురం వెళ్లాడు. అక్కడ నుంచి ధర్మవరం వచ్చి రైలెక్కి తిరుపతి వెళ్లాడు. తిరుపతి నుంచి రైలులో ధర్మవరం వచ్చి స్టేషన్‌లో అనుమానాస్పదంగా కూర్చున్నాడు. అతడిని జిఆర్‌పి ఎస్ఐ గోపీకుమార్, హెడ్ కానిస్టేబుల్ షణ్ముఖానందారెడ్డి గమనించి విచారించగా పాఠశాలకు వెళ్లడం ఇష్టం లేక ఇంటి నుంచి పారిపోయి వచ్చినట్లు తెలిపాడు. దీంతో వారు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి బాలునికి కౌన్సెలింగ్ చేసి వారికి అప్పగించారు.

టిడిపి కార్యకర్త పై వైసిపి నాయకుల దాడి

పుట్టపర్తి క్రైమ్ : టిడిపి కార్యకర్త, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాజీ కారు డ్రైవర్ సురేష్‌పై శుక్రవారం వైసిపి నాయకులు దాడి చేశారు. స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన సిఎం బహిరంగ సభ స్థల పరిశీలనకు వెళ్లిన సమయంలో సురేష్ వాహనం అడ్డుగా ఉండడంతో పక్కకు తీయమని సూచించగా అతడు అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వైసిపి నాయకులు దాడి చేసినట్లు సమాచారం. పోలీసులు అప్రమత్తమై అతడిని పోలీస్ స్టేషన్ కి తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపి, జనసేన నాయకులు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. సిఎం డౌన్ డౌన్.. పోలీసు జులుం నశించాలి అని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం సిఐ కొండారెడ్డి బాధితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని చెప్పారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు రక్ష

ఎమ్మెల్యే తిప్పేస్వామి

ప్రజాశక్తి-గుడిబండ

వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిరుపేదలకు రక్ష అని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని దేవరహట్టి పంచాయతీ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలువురిని పరీక్షించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఆర్థిక స్తోమత లేని కారణంగా దీర్ఘకాలిక వ్యాధులకు సరైన వైద్యం చేయించు కోలేకపోతున్నారని, అలాంటి వారి కోసం సిఎం జగన్ ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిపుణుల చేత రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు అంజేస్తు న్నారన్నారు. కార్యక్రమాల్లో ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, వైసిపి మండల కన్వీనర్ ఎంజేరేగౌడ్, సర్పంచి సతీష్‌కుమార్, ఎంపిడిఒ రామారావు, తహశీల్దార్ నాగభూషణ, నాగప్ప, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : కొత్తచెరువులో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరంలో ప్రజలకు 14 రకాల పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పదార్థాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచి నాగలక్ష్మి, జడ్పిటిసి శంకర్, ఎంపిపి రెడ్డప్పరెడ్డి, తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపిడిఒ, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండల పరిధిలోని హలుకూరు జడ్పి హైస్కూల్ ఆవరణలో ఎంపిడిఒ మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్‌బాబు, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, ఇఒఆర్‌డి నాగముని, పంచాయతీ కార్యదర్శి నరేష్, డాక్టర్లు మురళీకృష్ణ, అంబరీష్, మనోహర్‌నాయక్, అరవింద, సర్పంచి హనుమక్క శివలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శివరంగ ప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని పోతులకుంట గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్లు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్ జ్యోతి, ఎంపిడిఒ బరాన్‌సాబ్, డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, సర్పంచి మమత, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని బుధనాంపల్లి గ్రామంలో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరంలో ప్రజలకు పలు రకాల ఆరోగ్య సమస్యలపై వైద్య సేవలందించారు. కార్యక్రమంలో డాక్టర్లు రాజేంద్ర, నాగేంద్ర నాయక్, వైసిపి మండల కన్వీనర్ సివి. నారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుమలసేవేనాయక్, అంగన్వాడీ, సచివాలయ, ఉపాధి సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రొద్దం : 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం పేద, మధ్య తరగతి ప్రజలకు వరం అని ఎంపిపి చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి సచివాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో అన్ని జబ్బులకు ఉచిత వైద్యంతో పాటు మందులు అందజేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ అనంతాచారి, ఇఒఆర్‌డి కేశవరెడ్డి, స్వచ్ఛాంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జెట్టి మారుతిరెడ్డి, సర్పంచి రామాంజి, ఎంపిటిసి రామంజినమ్మ, డాక్టర్లు సోమశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

ధర్మవరం టౌన్ : 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం అని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. స్థానిక సాయినగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్వియా సాల్మన్, జిల్లా డిస్టిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ తిప్పయ్య పాల్గొన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులు సుబ్రహ్మణ్యం, జయలక్ష్మి, డాక్టర్లు శ్వేత, సురేష్ నాయక్, గౌతమి, ప్రియాంక, చంద్రిక, శ్రావణి, ఉరుకుందప్ప వైద్య సేవలు అందించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, పోషకాహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుబ్బిరెడ్డి, కౌన్సిలర్ షకీలా, ఎస్పీ బాషా, తీర్థాల రమణ, సుభాన్‌బాషా, కుమార్ స్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మణిమాల, తదితరులు పాల్గొన్నారు.

నలసాని రామ్‌ప్రసాద్‌కు డాక్టరేట్

కదిరి టౌన్ : గాండ్లపెంట మండల పరిధిలోని ద్వారనాల గ్రామానికి చెందిన నలసాని రామ్‌ప్రసాద్‌కు ప్రతిష్టాత్మక సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారు శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. లక్ష్మమ్మ, దశరథరామయ్య దంపతుల కుమారుడు రామ్‌ప్రసాద్. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 2016లో పరిశోధన చేశా రు. ప్రసిద్ధ కవి, పరిశోధకుడు శ్రీవెంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాలయాల్లో తెలుగు శాఖలో సుదీర్ఘ కాలం పదవీ బాధ్యతలు చేపట్టిన 'ఆచార్య లక్ష్మీకాంతం జీవితం రచనలు పరిశీలన' అంశంపై ఏడేళ్ల పాటు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పర్య వేక్షణలో పరిశోధనలు చేశాడు. రామ్‌ప్రసాద్‌కు డాక్టరేట్ పట్టా రావడం పట్ల హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, ఆచార్య పి.రాములు, అధ్యాపకులు, గ్రామస్తులు, అభినందించారు.



డాక్టరేట్ అందుకుంటున్న రామ్‌ప్రసాద్

ఒపిఎస్ అమలు చేయాలి : యుటిఎఫ్

కదిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సిఎం జగన్ హామీని అమలు చేయకపోవడం పట్టణంలో శుక్రవారం యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక మండల వనరుల కేంద్రం ప్రాంగణంలో పోస్ట్ కార్డు ద్వారా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బి.మైనుద్దీన్, భార్గవ, సునీల్‌కుమార్, బ్రహ్మేంద్ర, ఆజంబాషా, మధుసూదన్, మనోహర్, నాగరాజు, మహబూబ్ బాషా, నాగరాజునాయక్, మానస, అనిత, వనజ, అరుణ, ఫర్హానా, జయమ్మ, మధురవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ జీవనోపాధి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-కదిరి అర్బన్

ప్రతి ఒక్కరికీ జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌టిఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం జగన్ గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా దాదాపు 4 లక్షల మందికి పైగా జీవనోపాధి కల్పించార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ద్వారా నిరుద్యోగ యువతకు నిరంతరాయంగా ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా ప్రయివేట్ రంగంతో అనుసంధానం చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. యువత ప్రతిభ కనబరిచి మంచి అవకాశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ అథారిటీ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ సుస్మిత, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు

పాఠశాలకు మొక్కలు అందజేత

ప్రజాశక్తి-రొద్దం

టింబక్టివ్ కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కల్పవల్లి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కంబాలపల్లి ఎంపియుపి పాఠశాలలో మొబైల్ ఇంటర్ ప్రిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా టింబక్టివ్ సిబ్బంది పర్యావరణ విద్యలో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ, పచ్చదనం అభివృద్ధి వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అలాగే గ్రామంలోని శాంతి స్వరూప వన సంరక్షణ కమిటీ ద్వారా చింత, సీతాఫలం, వేప, నల్లమత్త, ఉసిరి, తదితర 150 మొక్కలను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో కల్పవల్ల సొసైటీ సిఇఒ చిరంజీవి, టీం లీడర్ కె.రవి, సిబ్బంది, హెచ్‌ఎం సురేంద్రరెడ్డి, కమిటీ ప్రెసిడెంట్ రఘునాథ్, సభ్యులు నరసింహారెడ్డి, గంగన్న, చంద్ర, మారెన్న, నారాయణప్ప, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి పలువురి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, భర్త కాచర్ల అంజి, వైస్ ఛైర్మన్లు వేముల జయరామిరెడ్డి, శంషాద్ బేగం, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రపు శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, 40 మంది వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, విద్యార్థి సంఘం నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిపి రావులచెరువు ప్రతాపరెడ్డి, చెరువు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆపిల్ కాయలతో తయారుచేసిన గజ మాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. మండల పరిధిలోని గొట్లూరు వృద్ధుల అనాథాశ్రమంలో 28వ వార్డు ఇన్‌ఛార్జి సరితాల బాషా ఆధ్వర్యంలో దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రూ. 5వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైసిపి సోషల్ మీడియా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో 100 మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కో కన్వీనర్లు టింకర్ షేక్షావలి, వాల్మీకి దిలీప్, చెన్నారెడ్డి, నాగార్జున, షేక్ దాదు, కృష్ణారెడ్డి, మురళీమోహన్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేతిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి దంపతులు

బత్తలపల్లి : ఎమ్మెల్యే కేతిరెడ్డి జన్మదినం సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాలుగురోడ్ల కూడలిలో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపిపి బగ్గిరి త్రివేణి, బగ్గిరి బయపరెడ్డి, ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, ఉప సర్పంచి కోటి గోపీనాథ్, ఎంపిటిసి కోటి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలు గ్రామాల్లో కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కమతం ఈశ్వరయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఈడిగ కాకప్ప, ఎంపిపి గజ్జెల వెంగళరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

శాంతి స్థాపనకు ముందుకు రావాలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రపంచం శాంతి స్థాపనకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ప్రముఖ మౌలానా జర్జీస్ అన్సారీ చతుర్వేది పిలుపునిచ్చారు. పట్టణంలోని షల్ఫియా మసీదులో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయనకు ఉమర్‌ఫారూఖ్‌ఖాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబివుల్లా 2023 షహీద్ టిప్పు సుల్తాన్ శాంతి సేవా పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముతవల్లి జావీద్, ఇబ్రహీం, డాక్టర్ నాగేంద్రకుమార్, హనుమంతు, పల్వందర్‌సింగ్, ఆంజనేయులు, నాగార్జున, శ్రీరాములు, ఇండీవర్, రహమాన్, సాజిద్, తంజీల్, ముజీబ్, ముఫ్తీ సలీం, ఉబెదుల్లా హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్మారకార్థం 'నా మట్టి నా దేశం' : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరుల స్మారకార్థం దేశవ్యాప్తంగా 'నా మట్టి-నా దేశం' కార్యక్రమం చేపట్టినట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు దేశ నాయకుల చిత్రపటాలు, జాతీయ పతాకం చేతపట్టి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకోగా కలెక్టర్‌తో పాటు జెసి కార్తీక్ స్వాగతం పలికారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తికి స్ఫూర్తిదాయకంగా నిలిచే ఈ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. డిఇఒ మీనాక్షి మాట్లాడుతూ గత నెల 15 నుంచి జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల నుంచి ప్రతి విద్యార్థి సేకరించిన మట్టిని జిల్లా కేంద్రానికి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎంఇఒలు ఖాదర్‌వలి, ప్రసాద్, సమగ్ర శిక్ష అభియాన్ సిఎంఒ అబ్దుల్ మాలిక్, ఎఎంఒ మహేందర్‌రెడ్డి, ఆనందబాబు, పాల్గొన్నారు.



సేకరించిన మట్టి, పూల మొక్కలు అందజేస్తున్న డిఇఒ మీనాక్షి

ప్రజలు మేల్కోకపోతే రాష్ట్రం అధోగతే

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి

ప్రజాశక్తి-రొద్దం

ఇకనైనా ప్రజలు మేల్కొనకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శుక్రవారం మండల పరిధిలోని కొత్తపల్లి, గౌరజీపల్లిలో పార్థసారథి ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బికె.సాయికళ్యాణ్, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, చిన్నప్పయ్య, సర్పంచి నాగరాజు పాల్గొన్నారు.

కొత్తచెరువు : చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ప్రభుత్వానికి తగదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు సుధాకర్, మధు, కిష్టప్ప, వెంకటేశు, రామ్మోహన్, బోయ రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు

పుట్టపర్తి క్రైమ్ : 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లిలో టిడిపి జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దయ్యాల ఉమాపతి, శ్రీరాములు, రాజప్ప, అమ్మినేని కేశవనాయుడు, కొత్తకోట నారాయణస్వామి, మల్లికార్జున, మనోహర్ మాల, చిట్టిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



'బాబుతో నేను' కార్యక్రమంలో పాల్గొన్న బికె పార్థసారథి

ముదిగుబ్బ : టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా శుక్రవారం మండల పరిధిలోని బిడిమర్రి, గంగిరెడ్డిపల్లి, కొడవండ్లపల్లి, బండ్లపల్లి, రంగాపురం, ఈదులపల్లి, తదితర గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ అభిమానులు ప్రజల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ చేపట్టారు. వీటిని రాష్ట్రపతికి పంపుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, దేవేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, జయకృష్ణ, లోకేష్ , బాలభాస్కర్, సురేష్‌రెడ్డి, వినోద్, గంగాధర్, లింగారెడ్డి, వీరనారప్ప పాల్గొన్నారు.